RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



గచ్చిబౌలి డివిజన్‌లో సమస్యల పై పాదయాత్ర
4లో

## కోదూరులో రెవెన్యూ సదస్సు



నల్గొండ హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 270 గురువారం 12 జూన్ 2025 పేజీలు : 8 వెల రూ. 1.00 epaper.manasakshi.in

### విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్

# వెంట్రుక కూడా పీకలేడు





మిగతా 2లో

● కాళేశ్వరంతో కరువును తరిమిన నేత
● తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
● ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
● చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
● కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
● మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,మన సాక్షి
కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

● ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
● అధికార వర్గాల సమాచారం



2లో

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

● నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు
● గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు




2లో

## కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

● దాంతో వరి దిగుబడులు పెరగడం అబద్ధం
● కాళేశ్వరం గొప్పలు చెప్పన కెసిఆర్ అందుకు బాధ్యులు
● చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,మన సాక్షి
కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు.

- మిగతా 2లో పేజిలో

# పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

### గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



హైదరాబాద్,మన సాక్షి తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్

- మిగతా 2లో పేజిలో



## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

● ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
● కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
● ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

2లో

## కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

■ వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
■ త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
■ వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
■ ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
■ 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
■ ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
■ కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్



హైదరాబాద్,జూన్11మన సాక్షి : క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం,

## పెరుగుతున్న కరోనా కేసులు..

ప్రధాని మోదీ కలిసే వారికి 'ఆర్టీ-పీసీఆర్' పరీక్ష తప్పనిసరి

● దేశంలో మళ్లీ 7 వేలు దాటిన కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య
● గడిచిన 24 గంటల్లో 306 కొత్త కేసులు నమోదు
● కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు



# పెరుగుతున్న కరోనా కేసులు..

దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసే మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.తాజాగా నమోదవుతున్న కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలు దాటింది. బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కరోనా కేసులు వెలుగుచూశాయి. దీంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 7,121కి చేరింది. ఇప్పటివరకు దేశంలో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 74కు పెరిగిందిద

## ఆక్వా పరిశ్రమకు ప్రభుత్వం చేయూత

ఇందు కోసం ఒక వెబ్ సైట్ సిద్ధం చేసారు.
. దీనిని ఆ రూపంలో త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది... ఈ అంశాలపై ఏపీ డిప్యుటీ- స్పీకర్ రఘురామకృష్ణం రాజు మీడియా సమావేశంలో పూర్తి సమాచారం అందించారు. పాలసీ మార్పులపై, కొత్త కంపెనీ ఏర్పాటుపై రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ..లోకల్ మార్కెట్ పెంచడంపై దృష్టి సారించి ప్రచారం చేస్తామని అన్నారు. 3 నెలల క్రితం ఆక్వా పరిశ్రమకు సంక్షోభం వచ్చింది.. ఫిషరీస్ డిపార్ట్మెంట్, ఎపిఎస్ఎడిసి కలిసి పలు సమావేశాలు నిర్వహించాయి.. 4 రూపాయలు ఫీడ్ మీద తగ్గించడం, ఎమ్మార్పీలో 14 రూపాయల వరకూ తగ్గింపు ఇవ్వాలని నిర్ణయించాం.. ఎన్నికల వాగ్దానం ప్రకారం 1.50 విద్యుత్ టారిఫ్ ఉండేలా వర్తింపచేస్తాం.. కామినేని శ్రీనివాసరావు నియోజకవర్గం, నా నియోజకవర్గం లోనే 3 లక్షల ఎకరాలు ఆక్వా సాగు ఉంది.. 600 కోట్ల భారం ఏపీ ఆక్వా పరిశ్రమపై పడింది.. ఈ భారం రైతు ఒక్కడిపైనే మోపడం సరైనది కాదని.. ప్రభుత్వ సహకారం కూడా ఉంటుంది... స్థానిక వినియోగం ఎలా పెంచాలి అని ఆలోచించి ఏపీ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ద్వారా కార్పస్ ఫండ్ ఏర్పాటు- చేస్తాం.. మా రెండు జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలు ఆక్వా ఉంది.. ఈపవర్ టారిఫ్ అమలు ద్వారా రైతుల కల సాకారం అవుతుంది.. ఏపీ ఫ్రాన్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీకి నలభై కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం.. వంద గ్రాముల నుంచి కిలో వరకు ప్యాక్ చేసి స్థానిక మార్కెట్ ను పెంచుతాం అని రఘురామ తెలిపారు.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

న్యూఢిల్లీ,జూన్11:దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు-
ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి.

## కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా
ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కేబినెట్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే కేబినెట్. కమిషన్ అడిగిన దానికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పారు. కేసీఆర్ గురించి అడిగి ఉంటే ఈటల చెప్పే వారని అన్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి 2013లో రాజకీయాల్లోకి వచ్చారు . 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచారు. 2018లో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరారు. 2019లో చేవెళ్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసి ఓడిపోయారు. మార్చి 2021లో కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.

# విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు



రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. . తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు.

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

(మొదటి పేజి (తరువాయి)
కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ. 3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ం

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

ములుగు,జూన్11 గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు.

## కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా



కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు.

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

హైదరాబాద్, ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ. 10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది.విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## రైతులకు అండగా కూటమి సర్కార్

ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసింది. కాడెడ్లతో నాగలి పట్టుకొని మంత్రి అనిత పొలం దున్నారు.. అలాగే, రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేసింది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్ ప్రారంభించింది. ఇక, హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారు.. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నాం.. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నాను అని మంత్రి అనిత చెప్పుకొచ్చారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యే కు అండగా దళిత సంఘాలు



అర్వపల్లి జూన్ 11 మన సాక్షి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామ్యూల్ కు అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని తెలంగాణ స్టూడెంట్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాం బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొంతమంది ప్రతిపక్ష నాయకుల అనుచరులు చిల్లర రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. దళిత ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక దుష్ప్రచారం చేస్తున్నారని వారి ఆటలను సాగనివ్వమని అన్నారు. నియోజకవర్గంలోని దళిత బిసి ఎస్టి మైనారిటీ ప్రజలందరూ ఎమ్మెల్యే వెంట ఉన్నారని, అన్నారు. ఇసుక మాఫియా, డ్రగ్, మద్యం సిండికేట్ దళారీలు, తమ ఆటలు సాగవని తెలవడంతో సోషల్ మీడియా ద్వారా విష ప్రచారాలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్యకర్తలు దళిత సంఘాలు, మేధావులు అన్ని గమనిస్తున్నట్లు తెలిపారు. మరోసారి ఎమ్మెల్యే పై విష ప్రచారం చేస్తే తగిన శాస్తి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవరకొండ మస్తాన్, శ్రీనివాస్, రాజు, సత్యనారాయణ, నాగరాజు, పాల్గొన్నారు

# ఆటపాటల విద్యతో శారీరక, మానసిక అభివృద్ధి



సూర్యాపేట రూరల్, 11 జూన్,మనసాక్షి అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య అందించ డంతో చిన్నారుల్లో శారీరక అభివృద్ధితో పాటు మాన సిక అభివృద్ధి పెరుగుతుం దని డిడబ్ల్యూఓ కె నర్సింహా రావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు. కేంద్రాల్లో విద్యార్థులకు యూనిఫామ్స్, ఫ్రీస్కూల్ బుక్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతు ందన్నారు. ముందుగా విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిం చి పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్ వీరమ్మ, ఏఎన్ఎమ్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు రమణ, సుజాత, సలోమి, ఆశా కార్యకర్తలు అర్చన, వెంకటమ్మ, సునీత, స్వర్ణలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి



దామరచర్ల జూన్ 11 మన సాక్షి : దామరచర్ల గిరిజన గురుకుల పాఠశాల భవనం నిర్మాణ పనులను తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా టి జి ఆర్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలో ఉన్నటువంటి ట్రైబల్ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాయ్స్ ) దామరచర్లకు సంబంధించిన శాశ్వత భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఇప్పటికి కేవలం 10% పనులు కూడా పూర్తి కాలేదు. ఈ పాఠశాల విద్యార్థులకు కనీసం తరగతి గదులు సరిపడ లేకపోగా, డార్మెటరీస్ కూడా సరిపడ అందుబాటులో లేదు. స్నానపుగదులు, మరుగుదొడ్లు కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా లేని పరిస్థితి ఉంది. రక్షిత మంచినీరు లేదు. ఇటువంటి సమస్యల వలన గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పం గాడి తప్పే ప్రమాదం ఉంది.

సంబంధిత అధికారులు, భవన నిర్మాణ గుత్తేదారులతో చర్చించి, వెంటనే భవన నిర్మాణం పనులు పూర్తి చేయించి విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్ నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ మైనారిటీ కళాశాల దరఖాస్తులకు ఆహ్వానం

కంగ్టి, జూన్ 11, మన సాక్షి :-సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో ప్రిన్సిపల్ రాములు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ మరియు 6,7,8 తరగతిలో మైనారిటీ సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ ఫస్ట్యయర్ లో ఎంఈసి, సిఈసి, గ్రూపుల్లో ఉన్నాయన్నారు. ఫస్ట్ ఇయర్లో మొత్తం-60 మైనారిటీ సీట్లకు గాను కొన్ని మైనారిటీ సీట్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు వాటికి అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు చెప్పారు. దరఖాస్తులు వ్యక్తిగతంగా స్కూల్ కు వచ్చి అప్లై చేసుకోవచ్చున్నారు.

“ కావాల్సిన పత్రాలు “

1.ఆధార్ నకలు

2.రెండు ఫోటోలు

3.ఫోన్ నెంబర్.

మరిన్ని వివరాలకు బాలుర పాఠశాల/కళాశాల 9676656592, 79950 57963,సంప్రదించాలని కోరారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి



అర్వపల్లి జూన్ 11 మన సాక్షి క్షయ వ్యాధి నిర్మూల నకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధి కారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు.

బుధవారం మండల పరిధి లోని కుంచమర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 20 మంది అనుమానితులకు టీబి పరీక్షలు నిర్వహించారు. వ్యాధి ప్రారంభంలోనే చికిత్స తీసుకుంటే వెంటనే నయమవుతుందని అన్నారు. అనుమానం ఉన్నవారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత నిర్ధారణ పరీక్షలకు హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ మోడల్ పర్సన్ వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కాయ, హెల్త్ అసిస్టెంట్ నాగరాణి, రవీందర్ రెడ్డి జానయ్య , ధనకొండ, జనార్దన్ రెడ్డి,ఆశ కార్యకర్తలు విజయ పాల్గొన్నారు.%ఱ

# ఘనంగా ఏరువాక వేడుక




మేళ్లచెరువు, జూన్11, మనసాక్షి: సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు రైతులు బుధవారం ఘనంగా జరిపారు. ఎద్దులను, ట్రాక్టర్లను పసుపు, కుంకుమలతో పూజించి అందంగా అలంకరించారు. మేళతాళాలతో ఊరేగింపుగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం వినాయ కుడి ఆలయానికి చేరుకుని నవదాన్యాలతో పూజల్లో పాల్గొన్నారు. సాగుకు ప్రకృతి అనుకూలంగా ఉండి, పాడిపంటలు వృద్ధి చెందాలని అర్చనలు చేశారు.

# రైతులు అధిక దిగుబడులు పొందాలి



తుర్కపల్లి, జూన్ 11 మన సాక్షి :సాగునీటి యజమాన్య పద్ధతులను పాటించి రైతులు అధిక దిగుబడులు పొందాలని ఏవో శ్రీ ఉమా అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను తగినంత వాడుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలని ,రసీదులను భద్రపరుచుకోవాలని ,చెట్లను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామారావు, శాస్త్రవేత్తలు చైతన్య, రమ్య , ఏ ఈ ఓ జెస్సి, రైతులు పాల్గొన్నారు..

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



సూర్యాపేట, జూన్ 11, మనసాక్షి: ఆత్మకూర్ (ఎస్) మండలంలోని నశింపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన 20 మంది యువకులు నసీంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ఎల్లయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు. నూతనంగా పార్టీ లో చేరిన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

# రెవిన్యూ సదస్సులకు అపూర్వ స్పందన



అర్వపల్లి జూన్ 11 మన సాక్షి రాష్ట్ర ప్రభు త్వం రైతుల సమస్యల పరిష్కారా నికి గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి అపూర్వ స్పందన వస్తుందని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్, రాంబాబు అన్నారు.

బుధవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం కేంద్రంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చిప్పలపల్లి యాదగిరి, రామరాజు జలంధర్ రావు, పా టి వెంకటరెడ్డి లక్ష్మీ ప్రసన్న, సరిత, సోమేశ్, రమేష్ ఇబ్రహీం శ్రీనివాస్ పాల్గొన్నారు

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అడవిదేవులపల్లి జూన్ 11 మన సాక్షి:అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి అన్నారు.దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో అడవిదేవులపల్లి మండలంలోని ఉల్సాయిపాలెం అంగన్ వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీని సూపర్వైజర్ సి.హెచ్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని, బడిబాట కార్యక్రమంలో భాగంగా గృహ సందర్శనలు చేసి పిల్లలను అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని తల్లులకు టీచర్లకు తెలియజేయడం జరిగింది. పిల్లలకు ఎల్ కె జి,యు కె జి ఆటపాటల ద్వారా విద్యా నేర్పించి, పౌష్టికాహారం పిల్లలకు, గర్భిణీలకు,బాలింతలకు ఇస్తారని తల్లులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శిరీష,తల్లులు,పిల్లలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి వారికి జేష్టాభిషేకం

రామసముద్రం జూన్ 11 మనసాక్షి

అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో బుధవారం స్వామి వారికి జేష్టాబి షేకం వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం ఆలయ శుద్ధి చేసి అభిషేకలు, అర్చనలు, పలు రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ నిర్వహించి ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ అర్చకులు బృందం భక్తులకు స్వామి దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే పౌర్ణమి వేడుకలు సందర్భంగా పలు ఆలయాల్లో అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తుల స్వామివార్లను దర్శనం కల్పించి ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గుంతలపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.భక్తులకు స్వామి దర్శనం కల్పించి ఆలయ పూజారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయంలో భక్తులకు అన్న దానం నిర్వహించారు.

# కోడూరులో రెవెన్యూ సదస్సు



అర్వపల్లి జూన్ 11 మన సాక్షి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగప రుచుకోవాలని సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవరావు అన్నారు.
బుధవారం మండల పరిధిలోని కోడూరులో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు సందర్శించి మాట్లాడారు. ఈరోజు కోడూరులో 90 దరఖాస్తులు జాజిరె డ్డిగూడెంలో 102 దరఖాస్తులు మొత్తం 192 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్న దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా సమస్యని పరిష్క రిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భాష పాక శ్రీకాంత్, రామరాజు జలంధర్ రావు, రైతులు, నిద్ర సంపత్ నాయుడు, రషీద్, చంచల శ్రీనివాస్, పాల్గొన్నారు

# భూ సమస్యలపై అర్జీలు పెట్టుకోవాలి



కంగ్టి, జూన్ 11, మన సాక్షి :భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి కార్యక్రమాన్ని తెచ్చిందని తహసిల్దార్ సి. భాస్కర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులు ఆయన మాట్లాడారు. భూ సమస్యలున్నవారు. సదస్సులో ఆర్జీ పెట్టుకోవాలని సూచించారు. ఆర్జీలను రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు గడువు ఇస్తారని తెలిపారు. ఈనెల 20 వరకు గ్రామాల్లో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఘనపూర్ లో భూ సమస్యలపై 9 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పండరి నాయక్,ఆర్ఐ మల్లేశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి,రెవెన్యూ సిబ్బంది వినోద్ కుమార్, జి.మోహన్, మల్లేష్ , ప్రవీణ్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు రాములు, కృష్ణ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమి

## మార్కెట్ చైర్మన్ వేణారెడ్డి



సూర్యాపేట జూన్ 11 మనసాక్షి వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ, ప్రకృతిని దైవంగా భావిస్తూ భూమిని, ఎద్దులను పూజించే సంప్రదాయం మన సంస్కృతిలో ప్రత్యేకమైనదని మార్కెట్ చైర్మన్ వేణారెడ్డి అన్నారు.తొలకరి చినుకులు పడుతుండటంతో సూర్యాపేట జిల్లాలో రైతులు ఉత్సాహంగా ఏరువాక పౌర్ణమి పండుగను జరుపుకున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్(ఎస్) మండలంలోని నెమ్మికల్ లో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి పూజల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొని పాడికి పూజలు చేశారు. అనంతరం నాగలి పట్టి పొలం దున్నారు. విస్తారమైన వర్షాలతో చెరువులు, కుంటలు నిండి పంట భూముల్లో సిరుల పంటలు పండాలని, రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లివిరయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శు భాకాంక్షలు తెలుపారు.ఈ కార్యక్రమం లో పలువురు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులు




తుర్కపల్లి, జూన్ 11 మన సాక్షి : భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ్యా నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయి పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గిద్దె కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, రైతులు నాయకులు పాల్గొన్నారు...

# సామాజిక న్యాయమే కాంగ్రెస్ ధ్యేయం

**ప్రజాప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు**

**ఏ పదవిలో ఉన్నా క్రమశిక్షణతో పనిచేశా**

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య**



నల్లగొండ, జూన్ 11, సాక్షి. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారి నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కొన్నేండ్లుగా తాను పార్టీకి పనిచేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత 25ఏండ్లనుంచి కాంగ్రెస్ అధిష్ఠానం ఏ పదవి ఇచ్చినా, ఏ కార్యక్రమం అప్పజెప్పినా నిబద్ధతతో పనిచేశానని, గత పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేశానని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి, గెలుపే లక్ష్యంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, దళిత, ఎమ్మార్పీఎస్ నాయకులు వచ్చి ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



శేరిలింగంపల్లి,జూన్ 11,మన సాక్షి:
ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యంగా డివిజన్లో పర్యటిస్తున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం. 2, స్ట్రీట్ నెం. 3 లో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ స్థానిక నాయకులతో కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకొని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ పరిష్కరించేలా కృషి చేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు సింగ్,శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సత్తార్, అర్జున్, సత్యనారాయణ, సదానంద్, ఇబ్రహీం, ముకేష్ సింగ్, విజయ్ సింగ్, గణేష్, ప్రకాష్, చరణ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమాచారం పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి



నారాయణపేట టౌన్,జూన్ 11మన సాక్షి :-వరదల సమాచారం పై ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వరద నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ఎస్పీ యోగేష్ గౌతమ్ అదనపు కలెక్టర్ సంచిత గంగ్వర్ తో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నదుల ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నదీ తీర గ్రామాలలో మక్తల్ 10, మాగనూర్ 4, కృష్ణ 4 గ్రామాలు ఉన్నాయని వాటికి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎన్ని షెల్టర్స్ గుర్తించారని కలెక్టర్ అడిగారు. గుర్తించిన షెల్టర్స్ భవనాల రిపోర్ట్ ను వెంటనే ఇవ్వాలన్నారు. ఎస్పీడీసీఎల్ విద్యుత్ శాఖ వారి యాక్షన్ ప్లాన్ ఇవ్వాలని ఎస్ ఈ నీ ఆదేశించారు. జిపి ల దగ్గర వాటర్ ట్యాంకర్స్ జిపి లలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని, మిషన్ భగీరథ అధికారులు యాక్షన్ ప్లాన్ఇవ్వాలని తెలిపారు. ఓల్డ్ ఏజ్ ఉమెన్ అందర్వి అన్ని వివరాలు ఉంచుకోవాలన్నారు. బోట్స్ ఫిషర్ మాన్ పంప్స్ లైవ్ జాకెట్స్ జెసిబి ట్రాక్టర్స్ ఎమర్జెన్సీ లైట్స్ వాకి టాకీ అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ వారు వరదలపై జంతువుల రక్షణ కొరకు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యశాఖ పరిధిలో ఆశా వర్కర్లు సూపర్వైజర్లు అందరిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుకు చేయాలన్నారు.ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ఎల్లో లెవెల్, ఆరెంజ్ లెవెల్ వరదల సమయంలో అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరదల్లో ఆహారము త్రాగునీరు షెల్టర్ విద్యుత్తు రవాణా వాహనాల సదుపాయం తదితర వాటిని ప్రమాద గ్రామాలైన 18 గ్రామపంచాయతీలలో అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు అందరు హెడ్ క్వార్టర్ లో ఉండాలి అని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, మక్తల్, కృష్ణ, మాగనూరు తాసిల్దారులు, విద్యుత్తు, మిషన్ భగీరథ, వ్యవసాయ పశువైద్య వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్‌లో సమస్యల పై పాదయాత్ర



శేరిలింగంపల్లి,జూన్ 11,మన సాక్షి: శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్లో నెలకొన్న సమస్యలు,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి రోజు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా జిపిఆర్ఏ క్వార్టర్స్, ఖాజాగూడ, రాయదుర్గం ప్రాంతాల్లో పలు సమస్యలను పరిశీలించారు. ప్రథమంగా, జిపిఆర్ఏ క్వార్టర్స్‌లోని నర్మదా అపార్ట్‌మెంట్స్ సెల్లార్‌లో గత వర్షాకాలంలో నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో, శాశ్వత పరిష్కారంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్‌ను గంగాధర్ రెడ్డి కోరారు. అనంతరం ఖాజాగూడ చెత్త డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజలకు అనారోగ్య హానికరంగా మారిన నేపథ్యంలో, దాన్ని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఖాళీగా ఉన్న క్రీడా మైదానాన్ని చదును చేసి యువతకు క్రీడల అవకాశాలు కల్పించాలని కోరారు. రాయదుర్గం బస్తీల్లో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు వాటర్ పైప్ లైన్ల కోసం ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ప్రశాంతి, ఎస్ఇ శంకర్ నాయక్, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి, డీఈ విశాలాక్షి, ఎలక్ట్రికల్ డీఈ లక్ష్మీ ప్రియ, టౌన్ ప్లానింగ్ అధికారులు రామకృష్ణ, జీషణ్, ఎంటమాలజీ ఏఈ తనూజ, స్థానిక నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటిని వృధా చేయవద్దు

## మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్



సూర్యాపేట జూన్ 11 మనసాక్షి పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛ మయిన త్రాగునీటిని అందించుట జరుగుతున్నది అట్టి నీటిని అవసరాల మేరకు పట్టుకొవాలని, నీరు వృధా గా పోకుండా నల్లాలకు మూతలు బిగించాలని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు,100 రోజుల ప్రణాళిక లో భాగంగా 10 వ రోజు పట్టణంలోని 10 వ వార్డు కుప్పిరెడ్డి గూడెం నందు సమావేశము నిర్వహించారు. సమావేశంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని వర్షా కాలం దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలలో మరి యు ఇండ్లలో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగాఉంచుకొని తమ ఇండ్ల లోని చెత్త ను తడి -పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి అన్నారు. అనంతరం వార్డ్ కు నీటిని సరఫరా చేయు పైపు నుండి నీటిని తీసుకొని క్లోరినేషన్ టెస్టింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.సత్యారావు , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డ్ అధికారి పి .నరేష్ , సయ్యద్ సమ్మి, టీఎంసీ శ్వేత,గుండు నాగరాజు, జవాన్ రఫీ మెప్మా సిబ్బంది,పారిశుద్ధ్య ,నీటి సరఫరా సిబ్బందివార్డు ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య కామన్ స్కూల్ తోనే సాధ్యం



సూర్యాపేట జూన్ 11 మనసాక్షి ప్రజలు తమ సంపాదన అంతా విద్య, వైద్యం మీద ఖర్చు చేస్తూ పేదరికం లోకి నెట్టివేయబడు తున్నారని సూర్యాపేట సామాజి క అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య అన్నారు. డిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఈ రోజు జరిగిన వేదిక సమావేశం లో ఆయన మాట్లాడుతూ జూన్ నెల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లను పరుగెత్తిస్తుంది అన్నారు. ఫీజుల నియంత్రణ ఉండదు. పుస్తకాల విక్రయాలు, యూనిఫామ్, టై, బెల్ట్ విక్రయాలు అన్ని పాఠశాలలోనే జరిగిపోతాయి. ఈ కార్యక్రమం లో వేదిక కో కన్వీనర్ లు రేపాక లింగయ్య, షేక్ సుభాని సభ్యులు అబ్దుల్ కరీం, నారబోయిన వెంకట్ యాదవ్, పుప్పాల వీరన్న, షేక్ ఉమర్, మిర్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీడి




అడవిదేవులపల్లి జూన్ 11 మన సాక్షి: జల సంచాయి,జల భగీరథ జె ఎస్ జె బి పనుల వెరిఫికేషన్ లో భాగంగా సెంట్రల్ టీమ్ మండలంలోని ఉల్సాయిపాలెం, అడవిదేవులపల్లి,కొత్తనంది కొండ,మొల్కచర్ల,బాల్నేపల్లి, చిట్యాల గ్రామపంచాయతీలలో ఫీల్డ్ విజిటింగ్ చేసి 18 ఉపాధి హామీ పథకం పనులను పూర్తి స్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ క్లస్టర్ ఏపిడి బాలకృష్ణ,ఎంపిడిఓ మాతంగి రమేశ్,ఏపీవో ఎల్.సూరా నాయక్,క్లస్టర్ టి ఏ చారి,టిప రాధ, వినోద్,పంచాయతీ కార్యదర్శులు చింతల శ్రీనివాస్,ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# దిగువపేటలో పారిశుధ్య పనులు



రామసముద్రం జూన్ 11 మనసాక్షి అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని దిగువ పేటలో డిప్యూటీ గఫూర్ బుధవారం పారిశుధ్య కార్మికులు ద్వారా వీధులు, మురికి కాలువల్లో చెత్త,వ్యర్థ పదార్థలను తొలగించి క్లోరినేషన్ చేపట్టారు. రోడ్లపై నిలిచిన నీటిని తొలగించి దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ ను చెల్లించారు. డిప్యూటీ ఎంపిడిఓ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాదులు, సీజనల్ వ్యాదులు రాకుండా ప్రత్యేక పారిశుధ్య పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫార్మ్స్ సిద్ధం



సూర్యాపేట జూన్ 11 మనసాక్షి తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యను అభ్యసించు విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాంసు కుట్టే బాధ్యతను మహిళా పొదుపు సంఘాల వారికి అప్ప చెప్పి స్కూల్ యూనిఫార్మ్ కుట్టించుట జరిగింది అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. పట్టణం పరిధిలోని 43 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన 3633 జతల యూనిఫాంసును స్కూలు ప్రారంభానికి ముందే కుట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాలకు బుధవారం పంపిణి చేయుట జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ సత్యారావు ఎస్ఎస్ఆర్ ప్రసాద్,యండి.గౌసుద్దీన్ ,మెప్మా టీఎంసీ శ్వేత పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం




శాలిగౌరారం జూన్ 11 మనసాక్షి నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని ప్రాంతీయ ఉద్యాన అధికారి ప్రవీణ్ అన్నారు. ఆయిల్ పామ్ మేఘా ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా బుధవారం మండలం లోని ఊట్కూరు గ్రామం లో నూతనంగా సాగు చేస్తున్న వేముల రాములు వ్యవసాయం క్షేత్రం లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో సుమారు పది వేల ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతం లోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ నరేందర్,,పతంజలి క్షేత్ర సహాయకులు కట్టగూరి రాము, రైతు వేముల రాములు ఇంద్రకంటి నరేష్, రమేష్, తదితరులు పాలుగోన్నారు.

# రైతు సదస్సులను ఉపయోగించుకోవాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జూన్11మాన సాక్షి భూ సమస్యలను పరి ష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, ఒకవేళ ఎవరైనా రెవెన్యూ సదస్సులకు హాజరు కాలేకపోతే, ఈనెల 20 వరకు నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవచ్చని స్పష్టం చేశారు. అంతకుముందు కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని 2 వ అంగన్వాడి కేంద్రాన్నిసందర్శించి "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరావు, సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు

# ఏపీ మోడల్ స్కూల్ కు ఆరుగురు విద్యార్థులు ఎంపిక

రామసముద్రం జూన్ 11 మనసాక్షి
అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ కు మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి ఆరు మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయూబ్ ఖాన్ తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఏప్రిల్ జరిగిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ పాఠశాలల నుంచి విద్యార్థులు కీర్తన , అస్మియ, యశస్విని, మమత, కిషోర్, పావని ఎంపికైనట్లు పేర్కొన్నారు.మోడల్ స్కూల్ కు విద్యార్థుల ఎంపికపై ఆ పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు , కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆయిల్ పామ్ తోటల సాగు లాభాదాయకమే




అర్వపల్లి జూన్ 11 మనసాక్షి ఆయిల్ పామ్ తోటల సాగు లాభదాయకమైన పంట కావున నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగు చేసుకోవాలని దేవస్థానం కమిటీ చైర్మన్, ఆయిల్ పామ్ రైతు అనిరెడ్డి రాజేం దర్ రెడ్డి అన్నారు. మంగళవారం అర్వపల్లి రైతు వేదికలో జరిగిన , ఆయిల్ పామ్ రైతుల అవగాహనా సదస్సు లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత సంవత్సరం అధికారుల సూచన మేరకు ఐదు ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ పామ్ తోట సాగు చేస్తు. గత సంవత్సరం అంతర పంటగా మిర్చి వేసినట్టు చెప్పారు. ఆయిల్ పామ్ తోటలో పని తక్కువ ఉందని, చీడ పీడల బెండదా లేదన్నారు. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి రమేష్, శాస్త్రవేత్తలు సురేష్, పద్మ,మండల వ్యవసాయ అధికారి పి గణేష్, ఏ ఈ ఓ లు సత్యం, శోభరాణి, శ్వేత, పతంజలి ఆయిల్ పామ్ జూనియర్ మేనేజర్ శశి కుమార్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, రైతులు తీర్మల్ రావు, పొట్టేపాక సైదులు,, లింగరాజు, చెంచల శ్రీనివాస్, జెట్టి కర్ణాకర్, లక్ష్మీకాంత రెడ్డి, అల్లం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



తుర్కపల్లి, జూన్ 11 మన సాక్షి :నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలేరు ఏ డి ఏ పద్మావతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు మాదాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన విక్రయ కేంద్రాలను, డీలర్ కేంద్రాలను తనిఖీ చేశారు. విక్రయ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, మోత్కూర్ ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు..

# భూ భారతి సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలిస్తాం



పెన్ పహాడ్ జూన్ 11 మన సాక్షి : భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు .రెవెన్యూ సద స్సులను సద్వినియోగం చేసుకోవాలని భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రెవెన్యూ వారు అవసరమైన చోట క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ధారావత్ లాలు నాయక్ తెలిపారు.బుధవారం పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సు లో98 దరఖాస్తులు రాగా అనంతారంలో52 భూ బుధవారం మొత్తం 150 దరఖాస్తులు వచ్చినాయని తాసిల్దార్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో అనంతరంలో సీనియర్ అసిస్టెంట్ రాద, ఎం ఆర్ ఐ రంజిత్ రెడ్డి, ఏ ఆర్ ఐ అజీజ ఉన్నిసా బేగం , నజీర్ అజారుద్దీన్ పుష్పలత సైదులు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు ..

# బస్సు పాస్ చార్జీలు తగ్గించాలి



దేవరకొండ జూన్ 11 మనసాక్షి : తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో దేవరకొండ డిపో మేనేజర్ టి రమేష్ బాబు కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పది లక్షలకు పైగా పేద, మధ్యతరగతి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సు ద్వారా పట్టణాలకు వెళుతుంటారు. ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెనుబారం పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్ పాస్ చార్జీలను పెంచినట్టు అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ కూడా పెంచాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులను ఇవ్వాలని పెంచిన 20% బస్సు చార్జీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్లె కిరణ్,సయ్యద్ అఫ్రోజ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్..



దేవరకొండ జూన్ 11 మనసాక్షి :

దేవరకొండ ఆర్టీసీ కండక్టర్ దార యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ బస్సులో దొరికిన బంగారం, కొంత నగదు ఉన్న బాక్స్ ను డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ- హైదరాబాద్ రూట్ లో నడుస్తున్న బస్సులో బుధవారం ఓ మహిళా ప్రయాణికురాలు చింతపల్లి నుంచి సంతోష్ నగర్ కు ప్రయా ణిస్తూ.. బంగారి చెవి రింగులు(అర్థ తులం), రూ.650 ఉన్న బాక్స్ ను మర్చిపోయినట్లు తెలిపారు. కండక్టర్ యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ గమనించి భద్రంగా దేవరకొండలో అందజేశారు. ఆర్టీసీ ఏడీసీ ఉపేందర్, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో విచారణ చేసి పోగొట్టుకున్న కుటుంబ సభ్యులకు అందజేశారు. నిజాయితీ చాటుకున్న సిబ్బందిని ఆర్టీసీ అధికారులు అభినందనలు తెలిపారు. బాధిత కుటుంబం వారు కృతజ్ఞతలు తెలిపారు.

# డిఎంకు ఏబీవీపీ వినతి



నల్లగొండ ,జూన్ 11 , మన సాక్షి.

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ముందు ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరుతూ బుధవారం ఏపీ విపి ఆధ్వర్యంలో యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు హనుమాన్ మోహన్లా ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్టిసి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం కోసం యూనివర్సిటీ ముందు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. యూనివర్సిటీకి వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థులు యూనివర్సిటీ సిబ్బంది సందర్శకులు వస్తుంటారని వారి అవసరార్థం బస్ స్టాప్ దగ్గర ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులు నెలకొని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి యూనివర్సిటీ కో కన్వీనర్ మౌనేష్ . నాయకులు సంపత్ విద్యార్థి నాయకులు ప్రవీణ్. శివ తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు విడుదల చేయాలి



నారాయణపేట టౌన్, జూన్ 11, మన సాక్షి :

గత తొమ్మిది నెలలుగా పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు, 14 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను, కోడిగుడ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు.బుధవారం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాధికారి గోవిందరాజులకు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ బిల్లులు పెండింగ్లో ఉండడం వలన కార్మికులు అప్పుల పాలవుతున్నారని మళ్లీ కొత్తగా అప్పులు పుట్టటం లేదని కిరాణం దుకాణాలలో బాకీ ఉండడం కారణంగా మళ్ళీ సరుకులు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ బిల్లులు విడుదల అయ్యే వరకు వంటలు చేయలేమని ఓ సందర్భంలో మధ్యాహ్న భోజన కార్మికులు తెలియజేశారు .ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ వారం లోపల మీ పెండింగ్ బిల్లులని విడుదల అవుతాయని హామీ ఇచ్చారు దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఈనెల 18 లోపల మాకు బిల్లులు వస్తే సరే లేనిపక్షంలో జూన్ 18 తారీకు తర్వాత ఎప్పుడైనా వంటలు బంద్ చేసి డీఈఓ కార్యాలయం ముందు దీక్షలకు కూర్చుంటామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నేతలు వెంకటమ్మ బాలమణి ఇందిరా యాదమ్మ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం కోసం 13న బిజెపి నిరాహార దీక్ష



నారాయణపేట టౌన్ జూన్ 11,మన సాక్షి :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజలకు వైద్యం అందకుండా చేసిందనీ నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ విమర్శించారు.బుధవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,జిల్లా మహిళా మో ర్చా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ తో కలిసి మాట్లాడుతు జిల్లా ఆస్పత్రిని తరలించడాన్నీ తప్పు పట్టడం లేదని ఇందులో ఎలాంటి రాజకీయం లేదని అన్నారు.జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రిని తరలించినప్పుడు దాదాపు 60 వేల జనాభా ఉన్న జిల్లా కేంద్రంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు ఎందుకు చేయలేదనీ ప్రశ్నించారు.దాంతో పట్టణ ప్రజలు వైద్యానికి దూరమయ్యారనీ అందరూ ప్రైవేట్ ఆస్పత్రులకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని అన్నారు.అభివృద్ధి విషయంలో బిజెపి ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.పట్టణంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు.ముందు ప్రత్యామ్నాయం చూపి ఆస్పత్రిని తరలించాల్సి ఉండన్నారు జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి ఆస్పత్రిని తరలించి అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఈ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు.సి ఎం.సొంత జిల్లాలో ఆస్పత్రి లేని పరిస్థితి దాపురించిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బస్తీ దవాఖానలు,పల్లె దవాఖానలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికి వైద్యం తీసుకు వస్తుంటే జిల్లా కేంద్రంలోనే ఈ ప్రజా ప్రభుత్వ పాలన వైద్యం లేకుండా చేసిందనీ విమర్శించారు.జిల్లా ఆస్పత్రికి బిజెపి వ్యతిరేకం కాదని అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవని అన్నారు.మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి సి ఎం వచ్చిన కనీసం కిలో మీటర్ రోడ్డు వేయక పోవడం విడ్డూరంగా ఉంటుందన్నారు.ఈ డిమాండ్లతో ఈ నెల 13న జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ఆధ్వర్యంలో 24 గంటల సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ దీక్షలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



శేరిలింగంపల్లి,జూన్ 11,మన సాక్షి:

కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 81 మంది లబ్ధిదారులకు 81,09,396 ఎనభై ఒక లక్ష తొమ్మిది వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా లబ్ధిదారులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి,శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 81 మంది లబ్ధిదారులకు 81,09,396/- ఎనభై ఒక లక్ష తొమ్మిది వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 81 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పచ్చడి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తాం



కుల్కచర్ల, జూన్ 11,మన సాక్షి:నిరుపేదలకు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఇందిరమ్మ కమిటీ మెంబర్ బోయిని సైన్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సమక్షంలో లబ్ధిదారులకు ప్రొసిడింగ్ లు అందజేసి, ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లమ్మ, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సాయన్న, నా గేరి భీమయ్య, చెక్కల హనుమంతు, చెక్కల శ్రీనివాస్, బోయిని అనంతయ్య, దండం కృష్ణయ్య, డప్పు చెన్నయ్య, తలారి రాజు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆంధ్ర రాష్ట్రానికి చెందిన 27 కులాలను బీసీలో చేర్చవద్దని వినతి



కూకట్పల్లి, జూన్ 11,మన సాక్షి.తెలంగాణ రాష్ట్రంలో తొలగించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 27 కులాలను తిరిగి బీసీ కులాలలో చేర్చాలని ప్రయత్నం జరుగుతుంది. బుధవారం బీసీ కమిషన్ వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలయ్య మాట్లాడుతూ 27 కులాలను బీసీలో చర్చ వద్దని మనవి చేస్తూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు నేటి యువతరానికి అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తీవ్రంగా ఖండిస్తున్నారు . ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఏ దుర్గారాణి, వైస్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రేణుక, ఆర్గనైజింగ్ సెక్రటరీ నవనీత, దుర్గాప్రసాద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్లూమ్ ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్,జూన్ 11,మన సాక్షి :రెండు నెలలలో హ్యాండ్లూమ్ ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనుల ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.బుధవారం ఆమె జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న హ్యాండ్లూమ్ ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆ సెంటర్ లో చేనేత జౌళి శాఖ తరపున ఎలాంటి శిక్షణలు ఇస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు వరకు నిర్మాణ పనులు పూర్తిచేసి సెంటర్ ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం టీజీ ఎంఎస్ఐడిసి, టెస్కో ఓ ఎస్ డీ హైదరాబాద్, మహబూబ్ నగర్ చేనేత జౌళి శాఖ ఏడి తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. బిల్డింగ్ నమూనా డిజైన్ ను చూశారు. ఎట్టి పరిస్థితుల్లో రెండు నెలల్లో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆమె తేల్చి చెప్పారు. సమీక్షలో టెస్కో ఓ ఎస్ డి రతన్ కుమార్, , టి జి ఎం ఎస్ ఐ డి సి,ఈఈ రవీందర్, డిఈ కృష్ణమూర్తి, ఏ ఈ సాయి మురారి, నారాయణ పేట చేనేత జౌళి శాఖ ఏడి బాబు పాల్గొన్నారు.

# టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నీ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



పెన్ పహాడ్ జూన్ 11 మన సాక్షి: మండల కేంద్రంలో టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు ను పరామర్శించిన నాగులపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం పెన్ పహాడ్ తూముల భుజంగరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సంకరమద్ది సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేఖ ఇంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు నారాయణ కృష్ణా రెడ్డి, సంకరమద్ది దామోదర్ రెడ్డి, నారాయణ పాపిరెడ్డి, మీసాల సోమయ్య, మాజీ సైనికుడు ఎపూరి నాగేష్, మీసాల ఇంద్రయ్య, సంకరమద్ది జగ్గారెడ్డి, అద్దాల వెంకన్న, మీసాల(గడ్డం) వెంకన్న, ఆడెపు మహేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.

# మోకిలలో తుల్జా భవాని హొటల్ ప్రారంభం




శంకర్‌పల్లి,జూన్ 11,మన సాక్షి: శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో బుధవారం తుల్జా భవాని హొటల్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ ఫుడ్ లవర్స్ కు మోకిల అడ్డాగా మారిందన్నారు. అద్భుతమైన రుచులతో అన్ని రకాల టిఫిన్స్ లను అందిస్తుందని చెప్పారు. హొటల్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హొటల్ ను ఏర్పాటు చేసిన కిషన్ నాయక్ కు భీమ్ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. హొటల్ ను ప్రారంభించిన భీమ్ భరత్ ను హొటల్ యజమాని కిషన్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. హొటల్ యజమాని కిషన్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్, శంకర్‌పల్లి పట్టణాలకు సమీపంలో మోకిల ఉండటంతో పాటుగా ఈ ప్రాంతం నుంచి హైదరాబాదుకు తరచుగా విద్యార్థులు, వ్యాపారవేత్తలు ప్రయాణిస్తుంటారు. చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల ప్రజలు, ఆహార ప్రియులు తమ అభిమాన బిర్యానీని తమకు దగ్గర్లోనే ఆస్వాదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంటారెడ్డి, మోకిలా తండా మాజీ సర్పంచ్ నీలమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, దేవల నాయక్, అశోక్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలి



నేలకొండపల్లి, జూన్ 11,మన సాక్షి: విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజనం వర్కర్స్, స్వచ్ఛ మిత్ర లకు బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ప్రభుత్వ పాఠశాల సంఖ్య ను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు సమిష్టి కృషి అవసరం ఉన్నారు. ఎక్కువగా విద్యార్థులను చేర్పించిన వారిని గుర్తించి సన్మానం చేస్తామని అన్నారు. మధ్యాహ్నం భోజనం లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా విద్యార్థుల కు రుచికరమైన భోజనం ను అందించిన ఏజెన్సీ లకు, అదే విధంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచిన స్వచ్ఛ ' మిత్ర లకు ఆగస్టు 15 న ఘనంగా సన్మానం చేస్తామని అన్నారు. విధుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీఆర్పీలు ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్, స్వీపర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి



నేలకొండపల్లి, జూన్ 11,మన సాక్షి:
గురుకుల పాఠశాలలో చేరే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణ అంతా కలియ తిరిగారు. అడ్మిషన్ల గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు గురుకులం లోకి వచ్చే సమయం కు అన్ని సిద్ధంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు. శానిటేషన్, వంటలు, కూరగాయల కు సంబంధించిన కమిటీ సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మోనూ లో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. గురుకులాలలో ఉంటున్న విద్యార్థులకు ఇంట్లోనే ఉన్నట్లు భావన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, గురుకుల పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



నారాయణపేట టౌన్, జూన్ 11 మన సాక్షి :
ఏరువాక పౌర్ణమిని పురస్క రించుకుని నారాయణ పేట పట్టణం బాపునగర్ లోని బుధవారం శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి దేవాలయం లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కోరారు. దేవాలయ ప్రాంగణంలో ప్రతి పౌర్ణమి రోజున భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మేకల రామకృష్ణ, కార్యదర్శి నారాయణ, కోశాధికారి వెంకటస్వామి, సభ్యులు గుంపు బాలరాజు, దూస నర్సింహులు, మేకల మురళి, వెంకటేష్, రమేష్, సంగ కృష్ణ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, అనిల్, నరసింహనాయుడు, రుద్రారెడ్డి, శ్రీనివాస్, కృష్ణ యాదవ్, ఎం.సంతోష్, రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి, జూన్ 11,మన సాక్షి:అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం టీచర్ బీ.కల్పన సూచించారు. రాజేశ్వర పురంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంను నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడేళ్లు దాటిన పిల్లలను గుర్తించి వారి ఇళ్ల ను సందర్శించి కేంద్రాలలో చేరాలని కోరుతున్నట్లు తెలిపారు. 5 ఏళ్లు దాటిన చిన్నారులను పాఠశాలలో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. గువ్వలగూడెం లో ఏసీడీపీవో రత్నకుమారి, సూపర్వైజర్ నాగమణి, టీచర్లు పుష్ప, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శిశువులకు రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలి



ధర్మారం,జూన్ -11: మన సాక్షి, శిశువులకు పూర్తి స్థాయి లో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందు 2 డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓ.పి.వి. , పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసు తో పాటు ఇవ్వాలని అన్నారు. రెండవ డోసు 10 వారాలకు, మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసు ను ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు.రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు,.కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఈ నీళ్ళ విరోచనాలు అదికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్చవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చని, కావున ఈ వ్యాధి నిరోధక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు. పిల్లలకు ఏదైనా సాధారణ అనారోగ్యం అంటే తేలికపాటి జ్వరం, దగ్గు మొదలైనవి ఉన్ననూ ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చును, శిశువుకు టీకా వేయించక ముందు వేయించిన తరువాత తల్లి పాలు పట్టవచ్చును. ఈ వ్యాక్సిన్ వినియోగం పైన ఇ-విన్ పోర్టల్ లో నమోదు పైన వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమములో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్ అండ్ ఐ), డా. స్వాతి భాను, వైద్యాధికారి, అఖిల, వి.సి.సి.ఎమ్ వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

# చుట్టుముట్టిన పోలీసు బలగాలు

## - భాగ్యనగరంలో కదం తొక్కిన నేతలు



శేరిలింగంపల్లి,జూన్ 11,మన సాక్షి:శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ నుండి బిఆర్ఎస్ సైనికులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె సప్పుడు అలాంటింది తప్పుడు ఆరోపణలు చేస్తూ మా మనోభావాలు దెబ్బతీయడం ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వానికి చెప్పడం జరుగుతుందన్నారు. కేసిఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ బాపు కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం. బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకలు, మహిళా నాయకలు, అభిమానాలు, కార్యకర్తలు జై తెలంగాణ జై కెసిఆర్ అంటూ నినాదాలతో భాగ్యనగరాన్ని మార్మోగించారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ



ధర్మారం,జూన్ ,11,మన సాక్షి: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని దొంగతుర్తి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకుడు కాల్వ కుమార్ తండ్రి ఇటీవల గుండెపోటుతో మరణించగా బుధవారం బి జె పి ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ కన్నం అంజయ్య బి జె పి నాయకులతో కలిసి కుమార్ ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. అంతకు ముందు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, టి జి పి ఏ పెద్దపల్లి జిల్లా నాయకులు సుంచు మల్లేశం, పేరెంట్ ఆవుల రమేష్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి జె పి నియోజకవర్గ నాయకులు కొమ్ము రాంబాబు, జిల్లా నాయకుడు మేడ వేణి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు తీగుళ్ల సతీష్ రెడ్డి, సందినేని లక్ష్మణ్, రేండ్ల శ్రీనివాస్, గుండ సత్యనారాయణ రెడ్డి, ఆకుల లక్ష్మణ్, సాగంటి నర్సయ్య, దేవసాని రాజయ్య, పల్లె లక్ష్మణ్, కర్రే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభినందనలు వెల్లువ



కూకట్ పల్లి,జూన్ 11,మన సాక్షి: టీపీసీసీ ఉపాధ్యక్షునిగా నియమితులైన పేద మధ్యతరగతి బడుగు బలహీన శ్రామిక వర్గాల ఆశాజ్యోతి బండి రమేష్ నీ బుధవారం వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ కి ఉపాధ్యక్షుడు నియమించడం చాలా సంతోశకరమైన విషయమని అన్నారు.కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ.బ్లాక్ ఎస్సీ సెల్ అద్యక్షుడు బందీగా బాల నర్సింహా,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్,ముప్పురి బాలరాజు,ఎస్.కె. వాహజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి



కొల్చారం, జూన్ 11,మన సాక్షి:ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని కొల్చారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో సహాయంగా ఉండే పశువులు, ఎద్దులను శుభ్రంగా కడిగి వాటి కొమ్ములకు రంగులు వేసి,రంగు రంగుల పూలదండలు, కాళ్లకు గజ్జెలు కట్టి వాటిని అందంగా అలంకరించి వాటికి ప్రసాదాలు పెట్టడం జరిగింది. అనంతరం ఎద్దులను ఊరేగింపుగా పంట పొలాలకి తీసుకెళ్లడం జరిగింది. వ్యవసాయ భూముల్లో దుక్కులు దున్నడం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భగవంతుని కరుణ కటాక్షంతో ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకున్నట్లు తెలిపారు.అలంకరణ చేసిన పశువులతో ఆనందంగా ఫోటోలు దిగడం జరిగింది.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన జిల్లా కలెక్టర్..!



జగిత్యాల,జూన్ 11,మన సాక్షి: ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురి కి విచ్చే సిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని జిల్లా కలెక్టర్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి కలెక్టర్ పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత ప్రగతి పథంలో దూసుకెళుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రితో జిల్లా కలెక్టర్ చర్చించారు.

# పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

## – జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల,జూన్ 11,మన సాక్షి: జగిత్యాల జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట %-% అంగన్ వాడి బాట కార్యక్రమన్ని ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామములో నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రవైట్ బడులకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు ఆట వస్తువులు, ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ , జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ ,సిడిపిఓ వాణిశ్రీ, సూపర్వైజర్లు పవిత్ర, లత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుసుమ జగదీష్ సేవలు మరువలేనివి



మంగపేట,జూన్ 11, మన సాక్షి: మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీష్, వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాజమల్ల సుకుమార్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఉద్యమ నేత కేసిఆర్, అడుగుజాడల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పడే వరకు కేసీఆర్ వెన్నంటే ఉండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్, ఆదేశాలతో ములుగు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించి ములుగు నియోజకవర్గ పార్టీనీ బలోపేతం చేయటంలో విశిష్ట సేవలందించిన జగదీష్ ఆకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నియోజకవర్గం ప్రజలకు తీరనిలోటని వారు ఎక్కడున్నా ములుగు నియోజకవర్గ తొలి జడ్పీ చైర్మన్గా ప్రజల గుండెల్లో చిరకాలం చెరగని ముద్ర వేశారని ఈ సందర్భంగా సుకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రూప భద్రయ్య, సీనియర్ నాయకులు దులగొండ సాంబశివరావు, చిట్టూరి రామకృష్ణ, జక్క రాజేంద్రన్, బొగ్గుల రాంబాబు, చెడిపల్లి రాము, డబ్బులు నాగేశ్వరరావు, కొంబత్తిని బాబురావు, సిద్ధి రామారావు, బిలపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి

## – ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ జూన్ 11,మన సాక్షి : నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నా మని, ప్రతీ మున్సిపాలిటీ లోనూ,డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతి పదికన చేపడుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రూ.7 కోట్ల 30 లక్షల తో 2,3,5,6,7,13 14 వార్డ్ లలోని హిమగిరి నగర్ పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పిఎన్టి కాలనీ నర్సారెడ్డి కాలనీ పద్మశ్రీ హిల్స్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోడ్డు వైడనింగ్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాజేంద్రన గర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శరత్ చంద్ర , మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, మునిసిపల్ అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



మిర్యాలగూడ,జూన్ 11, మన సాక్షి: మిర్యాలగూడ పట్టణంలోని 19 వార్డుకు చెందిన డబ్బీకార్ మల్లేష్ కు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన రూ:56,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బెజ్జం నాగరాజు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, 25వ వార్డు ఇన్చార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, లక్ష్మణ్, బంటు శ్రీనివాస్, శ్రీనివాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపర్ల కుటుంబాలకు మంత్రి, కలెక్టర్ పరామర్శ



ధర్మారం, జూన్ ,11,మన సాక్షి:

ధర్మారం మండలం చామనపెల్లి గ్రామంలో మంగళవారం రోజున ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తో సుమారు 52 గొర్రెలు మృతి చెందగా, విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,తో కలిసి గొర్రెల కాపరి కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గొర్రెల కాపరుల కుటుంబాలు సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



మంగపేట జూన్ 11,మన సాక్షి: పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, ఆదేశాల మేరకు మండల కేంద్రం లో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో, జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, మంగపేట మండల ఇంచార్జి, ఎంపెల్లి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇన్చార్జి లు చాతాళ్ళ రమేష్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ, హాజరై ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించి ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాల, ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను వివరించి జులై 07, న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా జరిగే జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు ములుగు మండల ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ, మండల సీనియర్ నాయకులు లంజపెల్లి శ్రీను మాదిగ, సారయ్య మాదిగ, ముత్యాలు మాదిగ, సిద్దు మాదిగ, కీసర సుమంత్ మాదిగ, చిన్న శ్రీను మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం




కుల్కచర్ల, జూన్ 11,మన సాక్షి: భూ భారతి చట్టం పేద రైతులకు చుట్టమని మరియు రైతులకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమని డిసిసి ఉపాధ్యక్షులు బోలుసని భీమ్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని భూ భారతి సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఎన్నో రోజుల నుండి భూ సమస్యల కోసం రైతులు ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేదాకా తిరిగితే సమస్యలు పరిష్కారం కాలేవు కానీ, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పి అంజిలయ్య గౌడ్, జిల్లా నాయకులు సుంకి రెడ్డి కృష్ణా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కే భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ సిహెచ్ ఆనందం, సొసైటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, మోర వెంకటేష్, భాను మరియు రైతులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# యువశక్తి యూత్ ఆధ్వర్యంలో బడిబాట




ధర్మారం జూన్, 11,మన సాక్షి:ధర్మారం మండలం పతిపాక యూత్ తాము చదివిన పాఠశాలలను బలోపేతం చేయడానికి నడుం కట్టినయువత కొన్ని సంవత్సరాల క్రితం తాము చదివిన పాఠశాల అభివృద్ధికి సంకల్పించుకొన్నారు ఆ గ్రామ యువకులు. మేము సైతం బడిబాటలో అంటూ కదంతొక్కి తమ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుట కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళితే ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోయువశక్తి యూత్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం రోజు తమ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటా కరపత్రాలు పంచుతూ తమ ఊరిలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సరిత, కృష్ణమోహన్, శారద, స్వరూప యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు రేశవేణి మహేష్,ప్రధాన కార్యదర్శి రాకేష్,ప్రచార కార్యదర్శి నితిన్, రాకేష్, అభిషేక్, గణేష్ స్వామి, వర్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మారం కనకయ్య, కొమరయ్య యువశక్తి యూత్ సభ్యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana, and Published at H.no 28-891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana. "Editor: MALLE NAGI REDDY, RNI NO. TELTEL/2022/83470 Cell: 9666924232. gmail id: manasakshi.in@gmail.com